ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 07.04.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. అస్సాం, కేరళ, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఈరోజు సాయంత్రంతో ముగియనుంది.
2. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను తొలగించాలని ప్రతిపక్ష సభ్యులు ఇచ్చిన అభిశంసన తీర్మాన నోటీసును రాజ్యసభ చైర్మన్ సీ.పీ. రాధాకృష్ణన్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తిరస్కరించారు.
3. హార్ముజ్ జలసంధిని గడువులోగా తెరవకపోతే ఇరాన్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు.
4. ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా నిన్న రాత్రి కోల్‌కతా నైట్ రైడర్స్, పంజాబ్ కింగ్స్ మధ్య జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది.

----------------------------

**CAMPAIGNING-ASSEMBLY POLLS**

అస్సాం, కేరళ, కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఈరోజు సాయంత్రంతో ముగియనుంది. వివిధ రాజకీయ పార్టీల అగ్రనేతలు ప్రచారం ముమ్మరంగా చేస్తున్నారు. అస్సాంలోని 126 స్థానాలకు, కేరళలోని 140 స్థానాలకు, పుదుచ్చేరిలోని 30 స్థానాలకు గురువారం నాడు ఒకే విడతలో పోలింగ్ జరగనుంది.

నిన్న అస్సాంలోని బార్పేట, హోజాయ్, దిబ్రూఘర్‌లలో బీజేపీ అగ్రనేత, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభలు నిర్వహించారు. అస్సాంలో బీజేపీ వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్న ధీమాను మోదీ వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లా, ప్రాంతం అభివృద్ధి తమ పార్టీకి, NDAకు ప్రాధాన్యత అని ఆయన పునరుద్ఘాటించారు. గత పదేళ్లుగా అస్సాంలో

శాంతి, శ్రేయస్సు వెల్లివిరిశాయని మోదీ పేర్కొన్నారు.

**S/B – PM MODI**

కాంగ్రెస్ పార్టీ కూడా రాష్ట్రంలో తన ప్రచారాన్ని ముమ్మరం చేసింది. నిన్న గౌహతిలో జరిగిన విలేకరుల సమావేశంలో సీనియర్ నాయకురాలు సెల్జా మాట్లాడుతూ.... కాంగ్రెస్ అందరికీ న్యాయం, సమాన హక్కుల కోసం నిలబడుతుందని అన్నారు. మరోవైపు అసోం గణ పరిషత్, అసోం జాతీయ పరిషత్, రైజోర్ దళ్ వంటి ఇతర రాజకీయ పార్టీలు కూడా రాష్ట్రవ్యాప్తంగా తమ ప్రచార ప్రయత్నాలను వేగవంతం చేశాయి.

పుదుచ్చేరిలో నిన్న బీజేపీ సీనియర్ నాయకుడు అమిత్ షా, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, డీఎంకే నాయకుడు, తమిళనాడు ముఖ్యమంత్రి ఎం. కె. స్టాలిన్ వంటి ప్రముఖ నాయకులు ర్యాలీలు, బహిరంగ సభల్లో పాల్గొన్నారు.

కేరళలో కూడా ప్రచార పర్వం ఉధృతంగా సాగింది, వివిధ రాజకీయ పార్టీల సీనియర్ నేతలు రాష్ట్రవ్యాప్తంగా సమావేశాలు, రోడ్‌షోలు నిర్వహించారు.

మరోవైపు, తమిళనాడులోని ఏక విడత పోలింగ్‌కు, పశ్చిమ బెంగాల్ మొదటి విడత పోలింగ్ కు సంబంధించిన నామినేషన్ల పరిశీలన ఈరోజు చేపడతారు. ఈ రెండు చోట్లా నామినేషన్ల దాఖలు నిన్నటితో ముగియగా, అభ్యర్థులు తమ పేర్లను గురువారం వరకు ఉపసంహరించుకోవచ్చు.

తమిళనాడులోని మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకు, అలాగే పశ్చిమ బెంగాల్‌లో మొదటి విడతలోని 152 నియోజకవర్గాలకు ఈ నెల 23న పోలింగ్ జరగనుంది. పశ్చిమ బెంగాల్ రెండో విడతలో 142 స్థానాలకు ఈ నెల 29న పోలింగ్ జరుగుతుంది. ఈ నాలుగు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన ఓట్ల లెక్కింపు వచ్చే నెల 4వ తేదీన జరుగుతుంది.

**NSD**

**------------------------**

**RS-LS REJECT MOTION**

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను తొలగించాలని ప్రతిపక్ష సభ్యులు ఇచ్చిన అభిశంసన తీర్మాన నోటీసును రాజ్యసభ ఛైర్మన్ సీ.పీ. రాధాకృష్ణన్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా

తిరస్కరించారు. తీర్మాన నోటీసును సంబంధిత అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత రాజ్యసభ చైర్మన్, లోక్‌సభ స్పీకర్ ఈ తీర్మానం నోటీసును అనుమతించడానికి నిరాకరించినట్లు పేర్కొన్నారు.

ప్రధాన ఎన్నికల కమిషనర్ పక్షపాత వైఖరితో వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ, ఆయనను పదవి నుంచి తొలగించాలని కోరుతూ ప్రతిపక్షాలు లోక్‌సభ, రాజ్యసభ రెండింటిలోనూ నోటీసులు ఇవ్వడం ఇదే తొలిసారి.

**NSD**

**------------------------**

**REV TRUMP-IRAN**

హోర్ముజ్ జలసంధిని గడువులోగా తెరవకపోతే ఇరాన్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు.

గల్ఫ్ ప్రాంతం గుండా ఇంధన సరఫరా సజావుగా సాగేలా చూసేందుకు, ఆమోదయోగ్యమైన ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి ట్రంప్ భారత కాలమానం ప్రకారం రేపు ఉదయం 5 గంటల 30 నిమిషాల వరకు గడువు విధించారు. వైట్ హౌస్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ట్రంప్.. ఒకవేళ జలసంధి మూసి ఉంచితే, ఇరాన్ ఇంధన రవాణా మౌలిక సదుపాయాలను అమెరికా లక్ష్యంగా చేసుకుంటుందని చెప్పారు. ఒప్పందం కుదరని పక్షంలో ఇరాన్ వ్యవస్థలను ధ్వంసం చేస్తామని హెచ్చరించారు.

**S/B – TRUMP**

**NSD**

**------------------------**

**PREZ-AP ACT**

ఆంధ్రప్రదేశ్ ఏకైక శాశ్వత రాజధానిగా అమరావతిని అధికారికంగా ప్రకటిస్తూ ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ సవరణ చట్టం 2026కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. నిన్న రాష్ట్రపతి ఈ చట్టానికి ఆమోదముద్ర వేసినట్లు కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ఒక నోటిఫికేషన్‌లో పేర్కొంది.

గత వారం బడ్జెట్ సమావేశాల సందర్భంగా లోక్‌సభ, రాజ్యసభలు ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ సవరణ బిల్లు 2026ను ఆమోదించాయి. ఈ కొత్త చట్టం ప్రకారం, ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధమైన హోదా లభించింది.

**NSD**

**------------------------**

**CUSTODIAL DEATH-JUDGEMENT**

2020లో తమిళనాడులోని తూత్తుకుడి జిల్లా సాత్తాన్‌కుళంలో తండ్రీకొడుకులు పి. జయరాజ్, జె. బెనిక్స్ ల కస్టోడియల్ మరణం కేసులో దోషులుగా తేలిన తొమ్మిది మంది పోలీసు సిబ్బందికి మదురైలోని మొదటి అదనపు జిల్లా సెషన్స్ కోర్టు మరణశిక్ష విధించింది.

కోవిడ్-19 లాక్‌డౌన్ సమయంలో నిర్ణీత సమయం మించి షాపు తెరిచి ఉంచారనే ఆరోపణలతో జయరాజ్, బెనిక్స్ లను 2020 జూన్ 19న పోలీసులు సాత్తాన్‌కుళం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆ రాత్రి పోలీసులు వారిని అత్యంత క్రూరంగా చిత్రహింసలకు గురిచేశారు, మరుసటి రోజు కోవిల్‌పట్టి సబ్ జైలుకు పంపారు. తీవ్ర గాయాల కారణంగా బెనిక్స్ 2020 జూన్ 22న కోవిల్‌పట్టి ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించగా, తండ్రి జయరాజ్ మరుసటి రోజు మరణించారు.

న్యాయమూర్తి జి. ముత్తుకుమారన్.. దోషులుగా తేలిన అప్పటి ఇన్‌స్పెక్టర్ ఎస్. శ్రీధర్, సబ్ ఇన్‌స్పెక్టర్లు కె. బాలకృష్ణన్, పి. రఘు గణేష్, హెడ్ కానిస్టేబుళ్లు ఎస్. మురుగన్, ఎ. సామదురై, అలాగే నలుగురు కానిస్టేబుళ్లు ఎం. ముత్తురాజా, ఎస్. చెల్లదురై, థామస్ ఫ్రాన్సిస్, ఎస్. వాలిముత్తులకు మరణశిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. ఈ కేసులో 10వ నిందితుడిగా ఉండి అరెస్టు అయిన అప్పటి సబ్ ఇన్‌స్పెక్టర్ పాల్‌దురై, ఆగస్టు 2020లో కోవిడ్-19 కారణంగా మరణించారు.

**NSD**

**------------------------**

**MORN IPL**

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా నిన్న రాత్రి కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో కోల్‌కతా నైట్ రైడర్స్, పంజాబ్ కింగ్స్ మధ్య జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. టాస్ గెలిచి బ్యాటింగ్

ఎంచుకున్న కోల్‌కతా నైట్ రైడర్స్ - వర్షం వల్ల ఆట నిలిచిపోయే సమయానికి 3.4 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 25 పరుగులు చేసింది. పంజాబ్ కింగ్స్ బౌలర్ జేవియర్ బార్ట్లెట్ రెండు వికెట్లు తీశాడు.

మ్యాచ్ ఫలితం తేలకపోవడంతో, రెండు జట్లకు చెరో పాయింట్ దక్కింది. కోల్‌కతా నైట్ రైడర్స్‌కు ఇది తొలి పాయింట్ కాగా, పంజాబ్ కింగ్స్ జట్టు రెండు విజయాలు, ఒక మ్యాచ్ రద్దుతో అజేయంగా నిలిచి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది.

కాగా ఈరోజు గౌహతిలోని బర్సాపరా క్రికెట్ స్టేడియంలో జరిగే మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్, ముంబై ఇండియన్స్ తో తలపడనుంది. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది.

**NSD**

**-----------------------**

**SWATI MP-I 07.04.2026**

**CAMPAIGNING-ASSEMBLY POLLS**

Campaigning for the Assembly elections in Assam, Keralam, and the Union Territory of Puducherry draws to a close this evening. In the final hours today, top leaders from various political parties will be making concerted efforts to connect with voters and strengthen their support base across these regions. Polling for 126 seats in Assam, 140 in Keralam and 30 seats in Puducherry will be held in a single phase on Thursday.

Yesterday, Senior BJP leader and Prime Minister Narendra Modi held public meetings at Barpeta, Hojai and Dibrugarh in Assam. Mr Modi expressed confidence that the BJP will form the government in Assam for a third consecutive term. He reiterated that the development of every district and region of the state remains a top priority for his party and the National Democratic Alliance (NDA). He said, the past ten years have been marked by peace and prosperity in Assam.

The Congress has also intensified its campaign in the state. Addressing a press conference in Guwahati yesterday, senior party leader Kumari Selja said the Congress stands for justice and equal rights for all. Meanwhile, other political parties, including the Asom Gana Parishad, Assam Jatiya Parishad, and Raijor Dal, have also stepped up their campaign efforts across Assam.

Puducherry saw hectic campaign activity yesterday, with prominent leaders addressing rallies and public meetings across the Union Territory. Senior BJP leader Amit Shah, Senior Congress leader Rahul Gandhi, and DMK leader and Tamil Nadu Chief Minister M. K. Stalin were among those leading the day's high-voltage campaigning.

In Keralam, the campaign trail remained equally vibrant, with senior leaders from various political parties holding meetings and roadshows across the state.

Meanwhile, scrutiny of nominations will be taken up today for single phase polling in Tamil Nadu and first phase of voting in West Bengal. The filing of nominations for both concluded yesterday, while candidates can withdraw their names until Thursday. Polling for all 234 Assembly seats in Tamil Nadu, along with 152 constituencies in the first phase in West Bengal, will be held on the 23rd of this month. Polling for the second phase in West Bengal will be held on 29th of this month, covering 142 seats.

Counting of votes for all four states and the Union Territory will take place on the 4th of next month. **CB/0417**

**SWATI MP-I 07.04.2026**

**RS-LS REJECT MOTION**

Rajya Sabha Chairman C P Radhakrishnan and Lok Sabha Speaker Om Birla have rejected the notice of motion brought by opposition Members to remove Chief Election Commissioner Gyanesh Kumar.

The Rajya Sabha Secretariat and the Lok Sabha Secretariat in separate communications informed that after due consideration of the notice of Motion and a careful and objective assessment of all relevant aspects and issues involved, the Chairman, Rajya Sabha and Lok Sabha Speaker have refused to admit the notice of Motion.

In a first, the opposition had submitted notices in both the Lok Sabha and the Rajya Sabha seeking to move a motion to remove the Chief Election Commissioner from the post, alleging a partisan attitude.

**CB/ANUPAM/0511**

**SWATI MP-II 07.04.2026**

**MORN IPL**

In IPL Cricket, the match between Kolkata Knight Riders and Punjab Kings was abandoned due to rain at the Eden Gardens in Kolkata last

night. Opting to bat after winning the toss, Kolkata Knight Riders got off to a disastrous start, reaching 25 for the loss of two wickets in just 3.4 overs before rain halted play. Punjab Kings pacer Xavier Bartlett dismissed overseas stars Finn Allen and Cameron Green in the second over. With no result possible, both teams shared a point each. It was the first point for the Ajinkya Rahane-led Kolkata Knight Riders, while the Shreyas Iyer-led Punjab Kings moved to the top of the points table, remaining unbeaten with two wins and one no-result.

In today's fixture, Rajasthan Royals will take on Mumbai Indians at the Barsapara Cricket Stadium in Guwahati at 7:30 PM Indian Standard Time. Rajasthan Royals are currently placed third on the points table, while Mumbai Indians are in sixth position. Royal Challengers Bengaluru occupy the second spot. <><><>

**NET/0440 HRS**

**SKS::SUSHMA NP-I 06.04.2026**

**CUSTODIAL DEATH-JUDGEMENT**

The first additional district and sessions Court in Madurai awarded death sentence to all the nine police personnel convicted in the custodial death of P. Jeyaraj and his son J. Beniks in Sathankulam in Tuticorin district in 2020. The quantum of punishment in the case was announced today. Jeyaraj and Beniks were taken to the Sathankulam police Station in Tuticorin district late in the evening of June 19,2020 on charges of having kept their shop beyond the deadline during the Covid 19 lockdown. They were brutally assaulted by the policemen at night and were lodged in Kovilpatti sub jail the next day. Beniks died of brutal injuries at the Kovilpatti Government hospital on June 22, 2020, while his father Jeyaraj died the next day. Judge G.Muthukumaran imposed death sentence on all the nine convicted police then inspector S.Sridhar, Sub inspectors K. Balakrishnan, P.Raghu Ganesh, head constables S. Murugan and A. Samadurai and four constables M. Muthuraja, S. Chelladurai, X.Thomas Francis and S.Valimuthu. The 10th suspect the then Sub inspector Paldurai who also was arrested died of Covid 19 in August 2020. The Madras High Court took suo moto cognizance of the custodial deaths on June 24. On 29th June, the High Court handed over the case to the CBI. After the Tuticorin Principal District Judge who had been closely monitoring the case, informed that personnel at the police station were not cooperating with the

Kovilpatti judicial magistrate's inquiry, the High Court directed the Tuticorin District Collector to depute revenue officers for taking control of the police station for collecting relevant materials. The chargesheet was filed by the CBI against the nine policemen on 25th September 2020. It filed a supplementary charge sheet on 12th August 12, 2022.<>

**JOY/CHENNAI/MAIL/2347 HRS**

**SWATI MP-II 07.04.2026**

**REV TRUMP-IRAN**

US President Donald Trump has issued a stark warning, saying the United States could decimate Iran in a single night if Tehran fails to reach a deal and the Strait of Hormuz, a crucial global energy route, is not reopened before the deadline. President Trump has set a deadline of 5:30 AM Indian Standard Time tomorrow for reaching an acceptable deal that ensures the free flow of energy through the Gulf. Speaking at a press conference at the White House, President Trump said the US could target Iran's energy and transport infrastructure if the Strait remains closed. He warned that Iranian systems could be destroyed swiftly if no deal is reached, while noting that some Iranian leaders appear to be negotiating in good faith, though the situation remains uncertain.

**(S/B TRUMP)**

Meanwhile, Iran has rejected US proposals for a ceasefire, demanding an end to hostilities, reconstruction assistance, and the removal of sanctions.

President Trump also criticized Pacific allies, particularly NATO countries, for not supporting US military efforts in the region. He expressed frustration that many allies declined to assist in reopening the Strait of Hormuz, which is vital to the global oil supply, despite US support for them in the past.

The press conference was held alongside the Chairman of the Joint Chiefs of Staff, General Dan Caine, and US Secretary of War Pete Hegseth, just days after US forces successfully recovered two crew members of an F-15 fighter jet downed in southern Iran. <><><>

**MAYUR/NET/0555 HRS**

**SWATI** **MP-I** **07.04.2026**

**PREZ-AP ACT**

President Droupadi Murmu has given her assent to the Andhra Pradesh Reorganisation (Amendment) Act, 2026, officially declaring Amaravati as the sole and permanent capital of Andhra Pradesh. A Law Ministry notification said, the President gave her assent to the Act yesterday. The Lok Sabha and the Rajya Sabha had passed the the Andhra Pradesh Reorganisation (Amendment) Bill, 2026 last week during the Budget session. The new law accords statutory status to Amaravati as the sole capital of Andhra Pradesh. <><><>

**ANUPAM/0633**